నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1 శనివారం 15 ఏప్రిల్ 2023



వీవోలకు ఉద్యోగ భద్రత కల్పించాలి

మిడ్జిల్ : ఐకేపీ వీవోల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించి, ఉద్యోగ భద్రత కల్పించాలని మండల అధ్యక్షురాలు సరిత, కార్యదర్శి గీత, కోశాధికారి వాణి ,అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఐకెపి,ఈవోలసమస్యలు ప్రభుత్వ పరిష్కరించాలని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సమస్యలు పరిష్కరించాలని ఏప్రిల్ మూడో తేదీ నుండి ఈనెల 16 వరకు ఆన్లైన్ సేవలు బందు చేశామని ప్రభుత్వ స్పందించ కుంటే ఏప్రిల్ 17 నుంచి రాష్ట్రవ్యాప్తంగా 20వ అధిక సమ్మె చేయాలని రాష్ట్ర కమిటీ పిలుపు నిచ్చారని తెలిపారు. ప్రభుత్వ స్పందించి వివో లకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్లో నిరవధిక సమ్మెకు అనుమతి ఇవ్వాలని ఎస్సై రామలాల్ నాయక్ వినతిపత్రం అందజేశారు.కార్యక్రమంలో వీవోలు, దేవమణి, గీత,మంజుల వాణి, వెంకటయ్య, నవనీత, సరిత, తదితరులు పాల్గొన్నారు.



ఊరురా అంబేద్కర్ పండుగ

- మారు మోగిన జైభీమ్
- పట్టణాలలో ,గ్రామాల్లో శోబాయాత్ర
- సామాజిక న్యాయం కోసం రాజ్యాంగ పరిరక్షణ
- శోబాయాత్ర వాడ వాడలో నీలిజండాలు
- సీపీఐ(ఎం),సీపీఐ,కాంగ్రెస్,బీఆర్ఎస్,బీఎస్పీ, నాయకులు



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా ఉమ్మడి జిల్లాలో ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.అంబేద్కర్ విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. విగ్రహం ఎక్కడున్నా.. బైక్ ర్యాలీలు నీల్ లాల్ జెండాలతో ప్రధాన కూడళ్లు నినదించారు.



వనపర్తి, గద్వాల, నారాయణపేట, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రాలతో పాటు ప్రధాన నగరాలు గ్రామాలల్లో సైతం అంబేద్కర్ జయంతులను హక్కుల దినంగా నినదించారు. ముఖ్యంగా సామాజిక ఉద్యమ కారుడు పూలే జయంతి సైతం ఇదే నెలలో ఉండటం విశేషం. నాగర్‌కర్నూల్ జిల్లాలో అంబేద్కర్ జయంతిని వినూత్నంగా నిర్వహించారు . ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనార్టీ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు జెట్టి ధర్మరాజు ఉత్సవాలకు కన్వీనర్‌గా ఉండి అట్టహాసంగా నిర్వహించారు. కలెక్టర్,జడ్పీచైర్‌పర్సన్, మున్సిపల్ చైర్‌పర్సన్‌ల ఆధ్వర్యంలో చిన్నారుల నృత్యాల మధ్య అంగరంగ వైబవంగా నిర్వహించారు.

అత్యంత క్లిష్ట సమయంలో

అత్యంత క్లిష్టసమయంలో జరుగుతున్న జయంతి ఉత్సవాలపై మేధావులు, ప్రజాస్వామిక వాదులు సైతం పాల్గొన్నారు. కేంద్రం అవలంబిస్తున్న విధానాల వల్ల బిఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం సైతం ప్రమాదంలో పడింది. హక్కుల చట్టాలను రద్దు చేసి ప్రమాధకరమైనవి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారు. ముఖ్యంగా మతచాందస వాదన లతో ముస్లీం హిందువుల మధ్య అగాధాలను సృష్టి స్తున్నారు. ఒకే జాతి ఒకే మతం అంటూ విభజన రేఖలు గీస్తున్నారు. ఇటువంటి సమయంలో నీల్ లాల్ ఐఖ్యత అత్యావశ్యకం అంటూ... మేధావులు పిలుపు నిస్తున్నారు.

> నీల్ లాల్ ఐక్యత ద్వారానే సామాజిక న్యాయం వస్తోంది. కేంద్ర ప్రభుత్వ విధానాలతో రాజ్యాంగం ప్రమాదంలో పడింది. సాధించుకున్న హక్కులను తొలగించి పనిగంటలు తగ్గించి నియంతృత్వ పాలనకు శ్రీకారం చుడుతున్నారు. అందుకే అంబేద్కర్ 132వ జయంతి సందర్బంగా హక్కులకు రక్షణకు ప్రతిన బూనుదాఅంటూ దిక్కులు పిక్కటిల్లేలా నినదించారు. పోరాడితే పోయేదేమి లేదు బానిస సంకెళ్లు వదలిపోవునని పిలుపు నిస్తున్నారు.



రాజ్యాంగాన్ని కాపాడుకుందాం: సీపీఐ(ఎం)

నవతెలంగాణ- మహబూబ్ నగర్

భారత రాజ్యాంగం కాపుడు కునేందుకు అందరూ ఐక్యంగా ముందుకు రావాలని సీపీఐ(ఎం) నాయకులు కోరారు.శుక్రవారం సీపీఐ(ఎం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు సీనియర్ నాయకులు కిల్లె గోపాల్, నల్లవెల్లి కురుమూర్తి, మాణిక్యం రాజు, విష్ణువర్ధన్, శ్రీనివాస్ తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అంబేద్కర్ ఆశయ లను ముందుకు తీసుకపోవాలని, అంబేద్కర్ భూములు ఫ్యాక్టరీలు ప్రభుత్వాల అధీనంలో ఉండాలని కోరారు. రాజ్యాంగంలోనూ అనేక అంశాలు పొందు పరచాలని చూసిన బూర్జువా నాయకులు అడ్డుకున్నారని, రాజ్యాంగంలో లౌకృతత్వం, ప్రజాస్వామ్యం భావ ప్రకటన స్వేచ్ఛ కోసం విశేషంగా కృషి చేశారని తెలిపారు.



మహబూబ్ నగర్ : మనువాదాన్ని ప్రతిఘటితం రాజ్యాంగాన్ని రక్షించు కుందా మని సీఐటీయూ సీనియర్ నాయకులు కే గోపాల్ అన్నారు. శుక్రవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో అంబేద్కర్ కళాభవన్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీగా వచ్చి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏప్రిల్ 11న మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి ఏప్రిల్ 14న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్132వ జయంతి సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి మతోన్మాద విధానాలను ప్రతిఘటించడం మనధర్మ శాస్త్రాన్ని వ్యతిరేకిస్తూ ప్రజలను చైతన్యం చేస్తూ ఈ యాత్ర కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా బొల్లె చంద్రకాంత్, సీఐటీయూ టౌన్ నాయకుడు జి రాజ్ కుమార్ , జిల్లా అధ్యక్షుడు ఎర్ర నరసింహులు, వెంకటేశు ఆంజనేయులు, సుజాత ,మహేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

' రాజ్యాంగ పరిరక్షణ జరగాలి '



నవతెలంగాణ - మహబూబ్ నగర్

అంబేద్కర్ గారి 132వ జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టి.ఎస్. యు.టి.ఎఫ్) మహబూబ్‌నగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ లోని స్థానిక బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ గారి విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఎన్.వెంకటేష్,కె.రవికుమార్ లు మాట్లాడుతూ అంబేద్కర్ వ్రాసిన రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపైన ఉందన్నారు. శాస్త్రీయ భావజాలం,సమానత్వ సాధన,ప్రజాస్వామ్య పరిరక్షణే రాజ్యాంగ రక్షణకు మూలాలని సమాన విద్య,సమాన హక్కులకోసం పోరాటం చేయాలని అదే అంబేద్కర్ కు మనమిచ్చే ఘనమైన నివాళి అని అన్నారు.రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్.కిష్టయ్య మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా భారతీయ భౌతిక వాద తాత్వికతకు, ఆధునిక మానవవాద భావాలకు ప్రతిరూపంగా భారత రాజ్యాంగాన్ని గొప్ప రూపకల్పన చేసిన అంబేద్కర్ గొప్ప తాత్వికుడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఎన్.వెంకటేష్, కె.రవికుమార్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎన్.కిష్టయ్య,జిల్లా కార్యదర్శులు హేమంత్ కుమార్, కిష్ట్యానాయక్, శ్రీనివాసులు,జిల్లా కమిటీ సభ్యులు శంకర్,జయంతి,సాయన్న, నరేష్, రమేష్, చంద్రయ్య,వివిధ మండల నాయకులు కతలయ్య, శ్రీనివాస్ ఆర్య,శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ అందరికీ ఆదర్శం

- అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం
- ఘనంగా అంబేద్కర్ జయంతి
- హాజరైనా ఎమ్మెల్యేలు, వివిధ మండలాల నాయకులు ,అధికారులు

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

అంబేద్కర్ అందరికీ ఆదర్శమని,అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దా మని,భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం వల్లే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అవకాశం ఏర్పడిందని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, క్రీడలు, యువజన సర్వీసులు, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం ఆయన మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని పాత పాలమూరు, కొత్త బస్టాండ్, ఏనుగొండ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...దళిత జాతి అభ్యున్నతి కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషి ఏ రాష్ట్రంలోనూ మచ్చుకైనా కనిపించడం లేదని తెలిపారు. సమాజంలోని అణగారిన వర్గాల వారు బాగుపడేందుకు రిజర్వేషన్లు అవసరమని భావించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. రాజ్యాంగం వచ్చి 70 సంవత్సరాలు గడిచినప్పటికీ ఇంకా దేశంలో పలుచోట్ల దళితులను చిన్నచూపు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దళిత, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతిని ఓర్వలేక పోతున్నారన్నారు. సమాజంలో కులవివక్షత, అంటరానితనం, అసమానత ఇంకా పలుచోట్ల కనిపిస్తోందన్నారు. ఆ వివక్షను రూపుమాపేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. సమాజంలో ఆర్థిక అసమానతలు రూపుమాపేందుకు రాష్ట్రంలో అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు. దళితుల అభ్యున్నతి కోసం ప్రత్యేక పాఠశాలలు, గురుకులాలు, దళిత బంధు అమలు చేస్తున్నామన్నారు. భవిష్యత్తులో తెలంగాణ మాదిరిగానే దేశవ్యాప్తంగా గురుకులాలు, దళిత బంధు, ఆత్మగౌరవ భవనాలు రావాలని ఆయన ఆకాంక్షించారు. అంబేద్కర్ కేవలం దళితులకు మాత్రమే దేవుడు కాదని దేశంలోని ప్రజలందరూ ఆయన దేవుడని మంత్రి పేర్కొన్నారు. రిజర్వేషన్ల ఫలాలను అనుభవించి బడుగు బలహీన వర్గాల ప్రజలంతా బాగుపడ్డారని అన్నారు. మహబూబ్ నగర్ జిల్లాలో ప్రత్యేకించి దళితుల అభివృద్ధి కోసం అన్ని రకాల పథకాలను అమలు చేస్తున్నామన్నారు. గతంలో పాత పాలమూరుతో సహా పట్టణం మొత్తం తాగునీరు లేక, సరైన వసతులు లేక ఇబ్బందులు పడ్డారని, ఇప్పుడు తాగునీరు, ఆసరా పెన్షన్లు, దళిత బంధుతో పాటు, దివిటిపల్లి సమీపంలో ఐటీ కారిడార్ లో పెద్ద పెద్ద పరిశ్రమలను తీసుకువస్తున్నామన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ కె. సీతారామారావు, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు రాజేశ్వర్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ కె సి నర్సింహులు, వైస్ చైర్మన్ గణేష్, ముడా చైర్మన్ గంజి వెంకన్న, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ ఇంచార్జ్ డి.డి పాండు, కౌన్సిలర్లు రామ్ లక్ష్మణ్, రామాంజనేయులు, కో ఆప్షన్ సభ్యులు రామ లింగం, మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్, దళిత సంఘాల ప్రతినిధులు, అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మహమ్మదాబాద్ : మండల కేంద్రంలోని, చౌదర్పల్లి, మంగంపేట్, జూలపల్లి, నంచర్ల గ్రామాలలో శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్132వ జయంతి సందర్భంగా విగ్రహాలకు పూలమాలవేసి నివాళులు అర్పించారు. గాదిర్యాల్ గ్రామంలో టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఈ రాములు,సర్పంచ్ పెరికిటి వెంకటరామిరెడ్డి ల ఆధ్వర్యంలో అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకొని విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కోట్ల రాములమ్మ,డిప్యూటి సర్పంచ్ రామకృష్ణ, స్కూల్ చైర్మన్ గాజుల శ్రీనివాసులు, అంబేద్కర్ సంఘ అధ్యక్షులు గండిటి చంద్రయ్య,దస్తయ్య టీచర్,లక్ష్మి కాంత్ రెడ్డి,ఇరివింటి అంజిలయ్య,గౌరమొల్ల అంజిలయ్య,గౌరమొల్ల గోపాల్ సురేష్,శీలం హనుమయ్య,కేఎచ్ వెంకటయ్య,కటికె శ్రీనివాసులు,ఇరివింటి శ్రీనివాసులు,బచ్చనొల్ల కృష్ణయ్య తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

రాజాపూర్ : రాజపురం మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. భారతదేశంలో ఆర్థిక అంశాలు రాజకీయ అంశాలు నైతిక విలువలను చాలా క్షుణ్ణంగా పరిగణించి కుల మత విభేదాలను సమానంగా పంచిపెట్టిన మహా యోధుడు భారతరత్న అవార్డు పొందిన మొదటి న్యాయవాది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ని కొనియాడారు. మన తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందంటే అతను రాజ్యాంగంలోని ఆర్టికల్ 3లో పొందుపరిచిన భారత భూభాగాలు మరియు రాష్ట్ర భూభాగాలు పంచుకోవడం లేదా కలుపుకోవడం అనే అంశాలను ఆదర్శంగా తీసుకొని ప్రత్యేక రాష్ట్రం సాధించామని డిసిఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి గుర్తు చేశారు.రాజకీయంగా ప్రతి ఒక్కరు ఎదుగుతున్నామంటే ఆయన పెట్టిన భిక్ష అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుశీల రమేష్ నాయక్, జడ్పీటీసీ మోహన్ నాయక్, సర్పంచ్ల సంఘం అధ్యక్షులు బచ్చి రెడ్డి, వైస్ ఎంపీపీ మైపాల్ రెడ్డి రైతుబంధు సమన్వయ సమితి అధ్యక్షులు నర్సింలు, టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీశైలం యాదవ్, బీఆర్ఎస్ పార్టీ యువ నేత దొండ్లపల్లి ఎంపీటీసీ అభిమన్యు రెడ్డి, కో ఆప్షన్ నెంబర్ అల్తాఫ్, ఎమ్మార్వో రాంబాయి, ఎంపీడీవో లక్ష్మీదేవి, ఎస్ఐ వెంకటరెడ్డి ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

గండీడ్ : మండల పరిధిలోని గ్రామాలలో శుక్రవారం అంబేద్కర్ 132వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.వివిధ గ్రామాల నుంచి భారీ సంఖ్యలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.అనంతరం హైదరాబాద్ లోని 125 అడుగుల అంబేద్కర్ విగ్రహావిష్కరణకు బయలుదేరిన బస్సును ప్రారంభించారు.కార్యక్రమంలో ఎంపీపీ మాధవి రాజ్ కుమార్ రెడ్డి,జడ్పీటీసీశ్రీనివాస్ రెడ్డి,వైస్ ఎంపీపీ ఈశ్వరయ్య గౌడ్,బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెంట్యా నాయక్,బిక్షపతి, లక్ష్మీనారాయణ,స్థానిక సర్పంచ్ చంద్రకళ నరేష్, రామచంద్రారెడ్డి,రాం రెడ్డి,ఎంపీడీవో రూపేందర్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శులు, స్థానిక దళిత నేతలు,తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్ : అంబేద్కర్ 132వ జయంతిని శుక్రవారం బాలానగర్ మండల అభివృద్ధి కార్యాలయ ఆవరణలో ఎంపీపీ కమల ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో పలువురు సిబ్బంది పాల్గొన్నారు. బాలానగర్ మండల పరిధిలో ని 37 గ్రామపంచాయతీలలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఆయా గ్రామపంచాయతీ సర్పంచులు కార్యదర్శులు సంఘ సభ్యులు అంబేద్కర్ జయంతి వేడుకలో పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.మండల కేంద్రం బస్టాండ్ కూడలి వద్ద జాతీయ రహదారిపై ఉన్న డాక్టర్ బాబాసాహెబ్ విగ్రహానికి పలువురు సంఘ నాయకులు ప్రజాసంఘాల నాయకులు పూలమాలలు వేసి జయంతి వేడుకలు జరుపుకున్నారు

మిడ్జిల్ : అన్ని వర్గాల ప్రజల కోసం భారత రాజ్యాంగాన్ని రాసి అందరికీ హక్కులు కల్పించిన ఘనత అంబేద్కర్ కి దక్కిందని ఆయన అందరూ ఆదర్శంగా తీసుకొని ఎదగాలని జెడ్పి వైస్ చైర్మన్ యాదయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని కంచనపల్లి, దోనూరు, వస్పుల, గ్రామాల్లో పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలేసి నివాళు లర్పించారు. మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో ప్రభుత్వ కార్యాలయంలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో, సీపీఐ(ఎం), బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీ పార్టీల ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాల్లో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు ,జెడ్పిటిసి శశిరేఖ బాలు , బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పాండు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షులు నరేష్, ఎంపీటీసీ గౌస్ సర్పంచ్ రాధిక వెంకట్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, నర్సింలు, నాయకులు అన్ని గ్రామాల సర్పంచ్లు ఎంపీటీసీలు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

జడ్చర్ల : అంబేద్కర్ బడుగు బలహీ వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు.అంబేద్కర్ 132వ జయంతి వేడుకలకు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగ స్ఫూర్తితోనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిందన్నారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. దళితుల ఆత్మగౌరవంతో బతకాలని దళిత బంధు తీసుకొచ్చారని, ఇలాంటి పథకం దేశంలో ఎక్కడా లేదన్నారు. దళిత బంధు లబ్ధిదారులు నేడు గౌరవంగా ఉన్నతమైన జీవితాన్ని గడుపుతున్నారన్నారని తెలిపారు. దళితుల అభ్యున్నతికి కృషి చేసిన ఏకైక ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ అని పేర్కొన్నారు. హైదరాబాద్లో నేడు ఆవిష్కరించనున్న 125 అడుగుల భారీ అంబేద్కర్ విగ్రహం దేశంలోనే ఎక్కడ లేదన్నారు. కులమతాల పేరుతో చిచ్చు పెట్టే వారి మాయలో పడొద్దని, అందరు కలిసిమెలిసి ఐక్యంగా ఉండాలని అన్నారు.

పాత బజార్లో ర్యాలీ : పట్టణంలోని పాతబజార్ కాలనీలోగల డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకల సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు వారి ర్యాలీ నిర్వహించారు. అంతకు ముందు బీజేపీ నాయకులు బాలా త్రిపుర సుందరి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన వాళ్ళు అర్పించారు. కార్యక్రమంలో వివిధ కుల సంఘాల నాయకులు, టీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ , బీఎస్పీ తదితర పార్టీల నాయకులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ : వైయస్సార్ తెలంగాణ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు శుక్రవారం నిర్వహించారు. వైయస్సార్ తెలంగాణ పార్టీ మహబూబ్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి ఆర్. రవి ప్రకాష్ ,మాట్లాడుతూ .. దేశ రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతజాతి గొప్పబిడ్డ అంబేద్కర్ గొప్ప సంఘసంస్కర్త మరియు ప్రముఖ న్యాయవాది అనిచివేతపై మానవ విజయానికి ఆయన జీవితమే ఒక గొప్ప ఉదాహరణ రాజ్యాంగ హక్కుల కల్పనకు అంబేద్కర్ కృషి చేశారు. కులం పేరుతో వివక్షను అంటరాని తనము అనే సామాజిక దురాచారాన్ని చిన్నతనం నుంచే ఆయన ఎదుర్కొని పోరాటం చేస్తూ ఇతరుల కొరకు సమానత్వం కొరకు పోరాడిన వ్యక్తిని తెలిపారు. రాసిన రచనలు ప్రవచనాలు అందర్నీ ఆలోచింపజేసే విధంగా ఉన్నాయి.సామాజిక విప్లవమునకు గురవుతున్న ఎస్సి కులాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ స్ఫూర్తితో మనమంతా ముందుకు నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, పార్టీ ఉపాధ్యక్షుడు ముకుందా చారి, పట్టణ అధ్యక్షుడు మహేందర్ జి, బీసీ సెల్ నాయకులు అశోక్ ,మొదలగున వారు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ :డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ నరసింహ రాష్ట్ర పోలీస్ ప్రధాన కార్యాలయము నందు డీజీపీ సమక్షంలో భారత రాజ్యాంగ నిర్మాత, దళిత హక్కులకు మార్గదర్శకుడు డాక్టర్ బాబాసాహెబ్ చిత్ర పటానికి పూలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎస్ పి. మాట్లాడుతూ భీంరావ్ రాంజీ అంబేద్కర్ , ఒక ప్రముఖ భారతీయ న్యాయవాదిని తెలిపారు. ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్త అని అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశాడని గుర్తుచేశారు. స్వాతంత్ర్య భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి, రాజ్యాంగ శిల్పిఅని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి,అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంలో భారత రాజ్యాంగాన్ని రచించి దేశానికి దిశా నిర్దేశం చేసిన మహనీయుడని కొనియాడారు. అంబేద్కర్ ఆశయాల సాధన దిశగా నేటి యువత నడుం బిగించి ఆయనను ఆదర్శంగా స్ఫూర్తిగా తీసుకోవాలని ముందుకు సాగాలని సూచించారు.



మహబూబ్ నగర్‌లో..



బాలానగర్‌లో..



గండీడ్‌లో..



జడ్చర్లలో..



మహమ్మదాబాద్‌లో..



మిడ్జిల్‌లో..



రాజాపూర్‌లో..





పేదలకు సిఎం కేసీఆర్ అండదండలు : మంత్రి

నవతెలంగాణ- వనపర్తి

నిరుపేదల వైద్యానికి ఖర్చులు భరిస్తూ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు అండగా నిలిచారని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. శుక్రవారం వనపర్తిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంగళవారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. 159 మంది లబ్ధిదారులకు రూ.54.48 లక్షల చెక్కులను పంపిణీ చేశారు. చెక్కులు అందుకు అందరినీ ఆప్యాయంగా పలుకరించారు. అనంతరం సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారుల మధ్య కూర్చొని వారితో పాటు సహపంక్తి భోజనం చేశారు.

యాదాద్రి ప్రధానార్చకుల ఆశీస్సులందుకున్న వారణాసి

నవతెలంగాణ- కొత్తకోట

యాదాద్రి శ్రీ లక్ష్మీ నృసింహస్వామి కోవెల ప్రధానార్చకులు శ్రీమాన్ డా. నల్లంథీఘళ్ లక్ష్మీ నరసింహాచార్యులను పామాపురం గ్రామ యువకుడు, రవాణా శాఖ మంత్రి పీఆర్ఓ కలిసి ఆశీస్సులందుకున్నారు.



ప్రపంచ మేధావి అంబేద్కర్

- అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి
- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి
- అంబేద్కర్‌కు నాయకుల ఘన నివాళ్లు



వనపర్తిలో..

నవ తెలంగాణ - వనపర్తి

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ అన్ని రంగాల్లో ముందుకు వెళ్లాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే కలెక్టరేట్,జెడ్పీహాలులో డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్‌కు అధికారులు, ప్రజా ప్రతినిధులు ఘన నివాళులర్పించారు. దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన అంబేద్కర్ 132వ జయంతి ఉత్సవాల్లో జెడ్పీ చైర్మన్, అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, ఆర్డీవో పద్మావతి, మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, ప్రజా సంఘాల నాయకులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి మాట్లాడుతూ విశ్వమానవమూర్తి బాబా సాహెబ్ డాక్టర్. బి.ఆర్. అంబేద్కర్ అన్నారు. చదువు ద్వారానే ఉన్నత స్థానం పొందవచ్చని అంబేద్కర్ రుజువు చేశారన్నారు. ఎన్నో అవమానాలకు గురైన అనుకున్నది సాధించి భారత రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ అంబేద్కర్ అందరికీ ఆదర్శప్రాయుడన్నారు. అదనపు కలెక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ ఏప్రిల్ మాసం మహానుభావుల మాసంగా వచ్చిందన్నారు. బాబు జగ్జీవన్ రామ్, జ్యోతిరావు పూలే, బిఆర్ అంబేద్కర్ల పుట్టినరోజు ఈ నెలలో రావడం విశేషం అన్నారు. భవిష్యత్తులో వచ్చే సమస్యలను సైతం ముందుగానే గ్రహించి బడుగు, బలహీన వర్గాలకు న్యాయం చేసే విధంగా రాజ్యాంగాన్ని రచించిన రాజ్యాంగ రూపకర్త, విశ్వ విజ్ఞాన మూర్తి, సామాజిక సమతాసూర్తి, భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అని అదనపు కలెక్టర్ కొనియాడారు. ఈ కార్యక్రమంలోఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి నుషిత, కోళ్ల వెంకటేష్, అధికారులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రపంచ మేధావి అంబేద్కర్ : కలెక్టర్

ప్రపంచ మేధావి డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ అని ఆయనను అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా శుక్రవారం వనపర్తి ఐడీఓసిలో, అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచ మేధావిగా అంబేద్కర్‌ను గుర్తించి భారతరత్న ఇచ్చారని తెలిపారు. ఆయన చేసిన సేవలు ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. వనపర్తి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

రాజ్యాంగాన్ని వామపక్షాలు కాపాడాలి : సీపీఐ(ఎం)

భారతదేశంలో రాజ్యాంగాన్ని వామపక్ష పార్టీలు కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందనిజిల్లా సీపీఐ(ఎం) పార్టీ కార్యదర్శి ఎండి జబ్బార్ అన్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఆయన ఘన నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ మనువాదాన్ని, మతోన్మాదాన్ని రెచ్చగొట్టే శక్తులను ఎదిరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలంతా ఐక్యంగా నిలబడాలన్నారు.అప్పుడే డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్‌కు నిజమైన నివాళులర్పించినట్లు అవుతుందన్నారు ఈ కార్యక్రమంలో టౌన్ కార్యదర్శి డి. కురుమయ్య, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు రాజు, జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి పరమేశ్వరాచారి, వ్యవసాయ కార్మిక సంఘం మేకల ఆంజనేయులు, టౌన్ కమిటీ సభ్యులు ఉమా,రమేష్, మదన్ భవన నిర్మాణ కార్మిక సంఘం టౌన్ అధ్యక్షులు బాలస్వామి,ఐద్వా నాయకురాలు సాయిలీల, నాయకులు పుల్లయ్య, గట్టన్న రత్నయ్యలు పాల్గొని అంబేద్కర్‌కు ఘన నివాళులర్పించారు.

తెలంగాణ వైఎస్ఆర్‌సిపి ఆధ్వర్యంలో : వనపర్తి జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి తెలంగాణ వైఎస్ఆర్‌సిపి వనపర్తి నియోజకవర్గం ఇన్‌ఛార్జి, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ మెంబర్ బూజల వెంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కే వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి, భాస్కర్, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు, చాణిక్య జిల్లా ఉపాధ్యక్షులు, బొడ్డుపల్లి సతీష్ కుమార్, జిల్లా యూత్ అధ్యక్షులు, రాజశేఖర్, జిల్లా సీనియర్ నాయకులు, అవినాష్, జిల్లా రైతు విభాగం అధ్యక్షులు, అన్వర్, జిల్లా మైనార్టీ అధ్యక్షులు బాలరాజు, జిల్లా కార్యదర్శి, కాంతయ్య, వనపర్తి మండల అధ్యక్షులు, శ్యామ్, పట్టణ అధ్యక్షులు, 98 వెంకటేష్, సీనియర్ నాయకులు, సందీప్, యూత్ మండల అధ్యక్షుడు, లోకేష్, యూత్ టౌన్ అధ్యక్షులు పాల్గొన్నారు.



ఆత్మకూరులో..



టిఎస్ఆర్‌టీసి ఆధ్వర్యంలో ...

టిఎస్ఆర్‌టిసి వనపర్తి డిపో ఎదుట భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి నాయకులు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ట అంజనేయులు, స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రీజియన్ నాయకులు ఎండి ఖయ్యూం కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్నారు. ఆర్టీసీ జేఏసీ నాయకులు ఏ కృష్ణయ్య, విశ్వనాథ్, బిఎస్ నారాయణ, బి. కృష్ణయ్య రవి, చందాపూర్ వెంకటయ్య, మహేష్, రఫీక్, పుష్ప, సిఐటియు టౌన్ కార్యదర్శి గోపాలకృష్ణ, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు నందిమల్ల రాములు, ఏజెంట్ రాజు కార్మిక నాయకులు, పాల్గొన్నారు.

తెలంగాణ వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో : డాక్టర్ బాబా సాహెబ్ బీమ్ రావ్ అంబేద్కర్ విగ్రహానికి వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు. కావలి బాలస్వామి నాయుడు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో యువ నాయకులు బుసిరెడ్డి స్వామి, ఎల్లపు నరేష్ నాయుడు, రాజవర్ధన్ నాయుడు, గోవర్ధన్ నాయుడు, శేఖర్ పాల్గొన్నారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో : స్థానికంగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి సిఐటియు వనపర్తి జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గంధం మదన్, జిల్లా కమిటీ సభ్యులు డి కురుమయ్యలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తోపుడుబండ్ల కార్మిక సంఘం అధ్యక్షులు బాలస్వామి, రాములు, హమాలీ సంఘం జిల్లా అధ్యక్షులు శాంతయ్య, సిఐటియు నాయకులు భావన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు జి బాలస్వామి, రాబర్ట్, మన్యం పాల్గొన్నారు.

సిపిఐ ఆధ్వర్యంలో : సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జీ.రమేష్, పి.కళావతమ్మ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జె.రమేష్, నరేష్, వంశీ, శివ కుమార్, రమణ, లక్ష్మీనారాయణ, వెంకటమ్మ పాల్గొన్నారు.

కేవీపీఎస్ ఆధ్వర్యంలో : అంబేద్కర్ విగ్రహానికి కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యపు రాధాకృష్ణ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కుల వివక్ష అంటరాని తనం నిర్మూళనకు రాజకీయ పార్టీలు, సామాజిక సంఘాలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గట్టన్న, రాజేష్, శివ, బీసన్న రంజిత్, వెంకటస్వామి, మధు, నారాయణ, ఈశ్వర్, అంజి పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో : డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మేకల ఆంజనేయులు పూలదండ వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యు.రాజు, ఆనంద్, పుల్లయ్య పాల్గొన్నారు.

ఆత్మకూరు : : ఆత్మకూరు ,అమరచింత పట్టణ మరియు పరిసర గ్రామాలలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆత్మకూరు పట్టణంలో శుక్రవారం ఉదయం మున్సిపల్ చైర్మన్ అంబేద్కర్ విగ్రహానికి ఉదయం వేసి నివాళులు అర్పించారు. చైర్మన్ గాయత్రి రవికుమార్ ,వైస్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి, వార్డు కౌన్సిలర్ పోషన్న మాట్లాడుతూ పట్టణంలోనీ ప్రజల కోసం ఫ్రిజర్ ప్రజలకోసం వితరణ చేసినందుకు ఆయనను నాయకులు అభినందించారు. పట్టణంలోని తాహసీల్దార్ కార్యాలయం నందు తహసీల్దార్ సింధుజ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్,పాలు పంచారు. ఈ కార్యక్రమంలో మాజీ పట్టణ అధ్యక్షులు రహమతుల్లా, నియోజకవర్గ యువజన అధ్యక్షులు తులసిరాజు ,జిల్లా నాయకులు గంగాధర్ గౌడ్, రవీందర్,అయుబ్ ఖాన్,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అదేవిధంగా సీఐటీయూ ఆధ్వర్యంలో శ్రీహరి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిందన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు దామోదర్, భారతీయుడు ,బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు. మండలంలోని వివిధ గ్రామాలలో మూలమల్ల, పిన్నెంచెర్ల గ్రామాలల్లో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.

కొత్తకోట : భారత రాజ్యాంగ నిర్మాణ కర్త డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 132 వ జయంతి వేడుకలు కొత్తకోట పట్టణంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. అఖిలపక్షం, సీఐటీయూ, ప్రభుత్వ ప్రైవేట్ సంస్థలలో కూడా అంబేద్కర్ జయంతి ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూరు : అమరచింత పట్టణంలో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు .ఉదయం స్థానిక మునిసిపల్ చైర్పర్సన్ మంగమ్మ నాగభూషణం గౌడ్ నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.సీపీఐ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి విజయరాములు మాట్లాడుతూ. రాజ్యాంగ స్ఫూర్తితో ముందుకు వెళదామన్నారు. బీజేపీ ప్రభుత్వం అంబేద్కర్ రాజ్యాంగాన్ని కాకుండా సొంత రాజ్యాంగాన్ని అమలు చేయడం దుర్మార్గమన్నారు. నేటి ఆధునిక రాజ్యాంగాన్ని కాదని మనువాదనీ అమలు చేసే కుట్ర జరుగుతున్నాదని దీనిని అందరూ తిప్పి కొట్టాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు అబ్రహం ,రవీందర్ ,మాసప్ప తదితరులు పాల్గొన్నారు.

అమరచింత పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీ దళితులకు మూడెకరాల భూమిని హామీ అమలు చేయాలని మండల ఎస్సీ సెల్ నాయకులు ప్రకాశం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, అయుబ్ ఖాన్ , పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్, మండల అధ్యక్షులు మహేందర్ రేడ్డి, నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు. సీపీఐ(ఎం) ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గోపి ,కేవీపీఎస్ ఉపాధ్యక్షులు శ్యాంసుందర్, వెంకట్, ఎస్. విజయ్,తదితరులు పాల్గొన్నారు.

వీపనగండ్ల : మండల కేంద్రంతో పాటు గోపాలదిన్నె కల్వరాల సంగినేనిపల్లి తూముకుంట బొల్లారం పల్లి గ్రామాలలో అంబేద్కర్132 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వీపనగండ్ల మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి ఎంపీడీవో కథలప్ప గ్రామ సర్పంచ్ నరసింహారెడ్డి ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి మండల రైతు బంధు అధ్యక్షులు ఎత్తం కృష్ణయ్య యాదవ్ వీపనగండ్ల గ్రామానికి 1995 96 పదవ తరగతి బ్యాచ్ చెందిన గంగులు, వెంకటేష్, రవీందర్ రెడ్డి రజాక్ సూర్య నారాయణ, కేవీపీఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు శరత్ మురళి, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బాల్ రెడ్డి ,మండల కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ వెంకటయ్య, మురళి, నాయకులు ఆశన్న ,ఎస్ఎఫ్ఐ నాయకులు నవీన్, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. సంగి నేనిపల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి గ్రామ సర్పంచ్ మౌలాలి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సదినేనిపల్లి గ్రామ ఉపసర్పంచ్ మోహన్. మాజీ ఉపసర్పంచ్ రామచంద్రయ్య గౌడ్. నాయకులు మీసాల మోహన్ వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

పెద్దమందడి : పెద్దమందడి మండల కేంద్రంలో, గ్రామాలలో శుక్రవారం ఘనంగా బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను నిర్వహించారు. పెద్దమందడి మండల కేంద్రంలో ఎంపీపీ మెగా రెడ్డి, తహసీల్దార్ సంధ్య, ఎంపీడీవో అబ్సలుద్దీన్, ప్రజా ప్రతినిధులు ఆయా ప్రభుత్వ కార్యాలయంలో, మద్దిగట్ల గ్రామంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు .

ఆత్మకూరు : ఆత్మకూరు మండల పరిధిలోని మూలమల్ల గ్రామంలో శుక్రవారం భారతరత్న అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని స్వామి వివేకానంద సేవ సమితి మరియు రెడ్ క్రాస్ వారి సహకారంతో రక్తదాన శిబిరం నిర్వహించారు. గ్రామ యువకుల స్వచ్ఛందంగా రక్తదానం చేయడం అభినందనేయమని రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు కుదుబ్ ద్దిన్ అభినందించారు. కార్యక్రమంలో వివేకానంద సేవా సమితి సభ్యులు ,రెడ్ క్రాస్ సాంకేతిక నిపుణులు లక్ష్మీపతి, సంతోష్ కుమార్, ఫిరోజ్ ,వైద్య సిబ్బంది లక్ష్మి, జయలక్ష్మి ,తమేశ్ ,కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరు : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను వాడ వాడలా ఘనంగా జరుపుకున్నారు. పెబ్బేరు పురపాలక కేంద్రంలోని అంబేద్కర్ పార్క్ దగ్గర అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. పురపాలక కేంద్రంలో ర్యాలీ నిర్వహించి ప్రజలకు అన్నదానం చేశారు. పట్టణంలో కాంగ్రెస్ పార్టీ,ఎంఐఎం ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలను నిర్వహించారు. మండలంలోని తోమాలపల్లి, పెంచికలపాడు, కొత్త సుగూర్ పలు గ్రామాలలో సర్పంచ్లు అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులతో పాటు మున్సిపల్ పాలకవర్గం సర్పంచులు, నాయకులు అంబేద్కర్ యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.





కొత్తకోటలో..



పెబ్బేరులో..



పెద్దమందడిలో..



వీపనగండ్లలో..

ఈదురు గాలుల .. భీవత్సం



నవతెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు ,అమరచింత పట్టణ పరిసర ప్రాంతాలలో గురువారం రాత్రి ఆకస్మాత్తుగా వీచిన ఈదురుగాలు బీభత్సం సృష్టించాయి.మొదట తొమ్మిదిన్నర గంటల ప్రాంతంలో చిన్నగా మొదలైన ఈదురు గాలులు క్రమంగా విపరీతంగా పెంచడం వలన అక్కడక్కడ చెట్లుకూలాయి, అమరచింత మండలం సింగంపేట గ్రామంలో కరెంట్ స్థంభం విరిగి రోడ్డుకు అడ్డంగా పడిపోయింది. ఆ సమయంలో రాత్రి కరెంటు పోవడంతో ప్రమాదం తప్పింది. అదేవిధంగా ఆత్మకుర్ అమర చింత,రోడ్డు పక్కనగల చెట్లు విరిగి రోడ్డుపై పడ్డాయి, అమర చింత రోడ్డులో మస్తీపురం రోడ్డు దగ్గర ఒక తుమ్మ చెట్టు ఇరిగి కరెంటు తీగలపై పడటంతో కరెంటు నిలిచిపోయింది.ఉదయం విద్యుత్ సిబ్బంది సరిచేశారు. ఇలా ఈదురు కాలులతో ప్రజలు భయందూలనకు గురయ్యారు. అమరచింత, ఆత్మకూరు పరిసర ప్రాంతాల్లో గురువారం రాత్రి మొత్తం చీకటిగానే ఉండిపోయింది. తిరిగి ఉదయం విద్యుత్ సిబ్బంది కరెంటు సరఫరాకు చర్యలు తీసుకున్నారు. పంట పొలాల్లో వరి చేను అడ్డంగా పడిపోవడంతో రైతన్నలు దీన అవస్థను వ్యక్తపరిచారు.

బాధితులకు ఎంపీపీ చేయూత



నవతెలంగాణ -పెద్దమందడి

పెద్దమందడి మండల పరిధిలోని చిన్నమందడి గ్రామంలో పూరి గుడిసె ప్రమాదవశాత్తు దహనమై సర్వం కోల్పోయిన మాల వెంకటస్వామి కుటుంబానికి బుధవారం చేసిన 10 వేల రూపాయల నగదు ఆర్థిక సహాయంతో పాటు వారికి రేకులతో ఇల్లు నిర్మించుకునేందుకు 25వేల రూపాయల విలువ గల రేకులను సైతం పెద్దమందడి ఎంపీపీ తూడి మేఘరెడ్డి గారు శుక్రవారం అందజేశారు.ఎలాంటి ఆపదలో ఉన్న వ్యక్తికైనా నేనున్నానంటూ ఎదురు వెళ్లి సహాయం అందించే మంచి మనసున్న తూడి మేఘారెడ్డి తమ తమ ఆయుష్షును పోసుకుని నిండు నూరేళ్ల చల్లగా వర్ధిల్లాలని ఆ కుటుంబ సభ్యులు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. పెద్దమందడి మండలం మోజర్ల గ్రామ ఒకటవ అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు ఆటపాటలతో విద్య నేర్పించేందుకు తగిన సామాగ్రి లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామ అంగన్వాడి టీచర్ శారద గ్రామంలోని రామకృష్ణారెడ్డి దృష్టికి తీసుకువెళ్ళింది. స్పందించిన ఎంపీపీ మెగారెడ్డి చిన్నారుల ఆటపాఠాలకై 5000 నగదును అంగన్వాడీ టీచర్ శారదకు అంద చేశారు.అనంతరం మోచర్ల గ్రామంలో సింగం కృష్ణయ్య ఇటీవల బైక్ యాక్సిడెంట్ లో ఎడమ చేయి బొక్క విరిగినందున ఆపరేషన్ నిమిత్తం ఆర్థిక సాయం కోరగా పెద్దమందడి ఎంపీపీ మెగారెడ్డి గారు 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం బాధితులకు కొత్త కాపు రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బాధితునికి అందజేశారు. అంతకు ముందు ఎంపీపీ మెగారెడ్డి మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వెల్టూర్ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, వనపర్తి కౌన్సిలర్లు బ్రహ్మం,రాధాకృష్ణ వెంకటేష్ లతోపాటు పెద్దమందడి సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు సత్యరెడ్డి, రామకృష్ణరెడ్డి, ముందరి తండా శంకర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ వెళ్లిన నాయకులు



కొత్తకోటలో..

నవతెలంగాణ- కొత్తకోట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా హైదరాబాద్ నడిబొడ్డున ఆకాశాన్ని అందిపుచ్చుకునేల ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ కర్త డాక్టర్ బీఆర్ అంబెడ్కర్ విగ్రహ ఆవిష్కరణకు కొత్తకోట నుంచి పెద్ద ఎత్తున తరలివెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్ లో కొత్తకోట నుండి వివిధ గ్రామాల దళిత సంఘాల నాయకులు తరలివెళ్లారు. ఈబస్ ను దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, తహశీల్దార్ బాల్ రెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్,ఎంపీపీ గుంత మౌనిక, మాజీ జడ్పీటీసీ విశ్వేశ్వర్‌లు జెండా ఊపి ప్రారంభించారు.

వీపనగండ్ల : హైదరాబాదులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమానికి వీపనగండ్ల మండల కేంద్రం నుంచి ఎంపీడీవో, రెవెన్యూ, మహిళా సమైక్య చెందిన అధికారులు మహిళా సంఘం సభ్యులు ఆర్టీసీ బస్సులో హైదరాబాదుకు తరలి వెళ్లారు. కార్యక్రమంలో ఎంపీడీవో కథలప్ప ఎంపీ ఓ బద్రీనాథ్ నాయక్ ఏఎస్ఐ చంద్రారెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మీకాంత్, ఆర్ఐ మూర్తి ఎంపీడీవో, తహసీల్దార్ ,మండల మహిళా సమైక్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

చరిత్ర ఆధారంగానే పాసిజాన్ని పాతరేయాలి

- ఎమ్మెల్సీ గోరటి వెంకన్న
- సంస్కృతీకరణ సమాజానికి ప్రమాదకరం
- ఎస్‌వీకే ట్రస్టు ప్రధాన కార్యదర్శి ఎస్.వినయ్‌కుమార్ నవ తెలంగాణ ప్రచురణల కౌంటర్ ప్రారంభోత్సవం





నవతెలంగాణ- వనపర్తి

చరిత్ర ఆధారంగానే పాసిజాన్ని పాతరేయాలని ఎమ్మెల్సీ గోరటి వెంకన్న అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎస్వైఆర్ బ్యాంకెట్ హాల్‌లో నవ తెలంగాణ ప్రచురణల కౌంటర్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ గోరటి వెంకన్న ముందుగా ఎస్. వినయ్‌కుమార్ తెలుగు అనువాదం చేసిన 'గాంధీజీ హంతకుడు' పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ నేటి తరానికి చరిత్ర గమనాన్ని వివరించి రేపటి భవిష్యత్తుకు బాటలు వేయాలన్నారు. తాత్వికమైన సిద్ధాంతాన్ని ఆచరించడం ద్వారానే పాసిజాన్ని ఎదుర్కోగలమన్నారు. ప్రధాన పార్టీలు, నాయకుల నైరాశ్యం వల్ల పాసిజం పెరుగుతోందన్నారు. భారతదేశంలో ఎప్పటి నుంచి అసమానతలు ఉన్నాయో అప్పటి నుంచే దానికి వ్యతిరేకంగా పోరాటాలు చోటు చేసుకున్నాయన్నారు. భూములు, సంస్థలు ప్రభుత్వ ఆధీనంలో నడవాలని డాక్టర్ బాబా సాహెబ్ ఆనాడే చెప్పాడని ఎమ్మెల్సీ గుర్తు చేశారు. ఎస్‌వీకే ట్రస్టు ప్రధాన కార్యదర్శి ఎస్. వినయ్ కుమార్ మాట్లాడుతూ మనువాద ప్రమాదాన్ని 150 యేళ్ల క్రితమే పూలే గ్రహించి వ్యతిరేకించారన్నారు. సమాజ పరిణామ క్రమంలో బ్రాహ్మణులందరూ సంస్కృతాన్ని సమాజంలోకి లాగేశారన్నారు. ప్రజలపై సంస్కృతాన్ని రుద్దడం ఇష్టంలేక సరళంగా ఉండాలనే సదుద్దేశంతో తన పేరులోని'య' వొత్తును తొలగించారన్నారు. సంస్కృతీకరణ చాలా ప్రమాదకర మన్నారు.గతంలో స్థానికంగా వెలసిన దేవుళ్ల ముందు శూద్రులు, క్షుద్రపూజలు చేసే వారని,వారి స్థానంలోకి నేడు బ్రాహ్మణులు వచ్చారన్నారు.ఆధునిక విద్యను ప్రోత్సహించడం కోసం సత్య సోధక్ సమాజాన్ని పూలే స్థాపించారన్నారు. అసమానతలకు వ్యతిరేకంగా, స్త్రీ జాతి విముక్తికోసం పని చేశారన్నారు. నేటి తరానికి ఉపయోగపడేలా ఎస్‌వీకేలో విద్యార్థులకు ట్యూషన్లు, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిచడం కోసం డిటిపి, సాఫ్ట్‌వేర్ ఇన్‌స్టాల్‌మెంట్, మహిళలు కుట్టు మిషన్ శిక్షణలు చేస్తున్నామన్నారు. సామాన్యులకు ఉపయోగపడేలా జనరిక్ మెడిసిన్‌ను అందుబాటులోకి తెచ్చామన్నారు. అలాగే జనరిక్ మెడికల్ షాపుల్లో సాహిత్యాన్ని, రచనలను అందుబాటులో ఉంచుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నవ తెలంగాణ బుక్ హౌజ్ ఎడిటర్ కె. ఆనందాచారి, బుక్ హౌజ్ మేనేజర్ కృష్ణారెడ్డి,సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్,జిల్లా కార్యదర్శి ఎండి.జబ్బార్, నాయకులు, మేధావులు, ఉపాధ్యాయులు, విద్యావంతులు, కళాకారులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
నాగర్‌కర్నూలు
3
శనివారం 15 ఏప్రిల్ 2023

ప్రజాస్వామానికి మూలస్తంభాలు పత్రికలే

• మాలమహానాడు రాష్ట్ర సెక్రటరీ ఎం శంకర్



నవతెలంగాణ -పెద్దకొత్తపల్లి

ప్రజాస్వామ్యానికి మూల స్తంభాలు పత్రిక లేనని మహానాడు రాష్ట్ర కార్యదర్శి ఎం శంకర్ అన్నారు. శుక్రవారం మండలం కేంద్రంలో విశ్వజ్ఞాని, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో భాగంగా మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు పబ్బతి శ్రీకృష్ణ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో పత్రికా విలేకరులను మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి ఎం శంకర్ ఆంధ్రజ్యోతి విలేకరి పిల్లి కృష్ణయ్యను, నవతెలంగాణ విలేకరి కళ్లెపు భాను ప్రకాష్‌ను, ఆంధ్రప్రభ విలేకరి వెంకటస్వామిని, నమస్తేతెలంగాణ విలేకరి సందు శ్రీనివాసులను, ప్రజాపక్షం విలేకరి సంగం కుమారును శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత దేశంలో మానవ విలువలు, మానవ హక్కులు హరించినప్పుడు ప్రజల తరుపున న్యాయ పోరాటం చేసేది పత్రిక, ఎలక్ట్రానిక్ మీడియా సంస్థలు మాత్రమే అని గుర్తు చేశారు. ఆనాడు కులఅహంకారంతో దాడులకు తట్టుకోలేక ఎవరికీ చెప్పుకోవాలో తెలియనటువంటి రోజుల్లో మనిషి రూపంలో ఉన్న మనుషులు క్రూరంగా ప్రవర్తిస్తున్న రోజులో మాటలు వచ్చిన మాట్లాడలేని రోజుల్లో వారికి జరుగుతున్న అన్యాయాలకోసం సొంతంగా ముక్‌నాయక్ పత్రికను స్థాపించి వారి కష్టాలను ప్రపంచానికి తెలియచేప్పాడని, ఆయన స్ఫూర్తితో తను విలేకరులను సన్మానిస్తున్నందుకు గర్వంగా ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా సలహాదారు తలారి లక్ష్మణస్వామి, జిల్లా కార్యదర్శి జెట్టి కుర్మయ్య, పెద్దకొత్తపల్లి మండల ప్రెసిడెంట్ బండి సుబ్బయ్య, వైస్ ప్రెసిడెంట్ మొట్టే సుధాకర్, మాలమహానాడు సీనియర్ నాయకులు జెట్టి భగవంతు, కందూ రిరాజు, తదితరులు పాల్గొన్నారు.

చేపల వలకు చిక్కి చనిపోయిన మొసలి

నవతెలంగాణ - అచ్చంపేట రూరల్

ఆంధ్ర, తెలంగాణ రాష్ట్ర సరిహద్దు ప్రాంతం అయిన మద్దిమడుగు రేంజ్ పరిధిలోని కృష్ణానదిలో చేపల వలకు చిక్కి ఒక పెద్దమొసలి మృతిచెందినట్లు ఫారెస్ట్‌రేంజ్ అధికారి ఆదిత్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయం తెలిసిన వెంటనే అక్కడ ఉన్నటువంటి చేపల పట్టే వారి 14బోట్లను శుక్రవారం సీజ్ చేసినట్లు తెలిపారు. గతంలోనే మత్స్యకారులకు అడవిలో చేపలు పట్టొద్దని హెచ్చరించి నోటీసులు, కౌన్సిలింగ్ ఇచ్చినట్లు తెలిపారు. మృతిచెందిన మొసలి ఏ బోటు వలలో చిక్కిందో దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. ఈ విషయం మీద ఎన్ఎస్ టీఆర్ అధికారులకు సమాచారం ఇవ్వడం జరిగిందని, వన్యప్రాణి చట్టం ప్రకారం కేసునమోదు చేసి సమగ్ర విచారణ జరిపి దర్యాప్తు చేస్తున్నట్లు రేంజ్ అధికారి ఆదిత్య పేర్కొన్నారు.

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషిచేద్దాం

• మండల సీపీఎం కార్యదర్శి దశరథం



నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

భారత రాజ్యాంగ కర్త, బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని డాక్టర్ అంబేద్కర్ ఆశయాల సాధనకోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మండల సీపీఎం పార్టీ కార్యదర్శి ఎం దశరథం అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలోను అదేవిధంగా కల్వకోలు గ్రామంలోని అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించి అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు పెబ్బేటి శంకర్, కేవీపీఎస్ మదిలేటి, గ్రామపంచాయతీ కార్మికులు చెన్నమ్మ, ఎల్లమ్మ, బాలస్వామి, శివ, నిరంజన్, కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

యోగా చేయడం ఆరోగ్యానికి మంచిది

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

ప్రతిరోజూ యోగా చేయడం ఆరోగ్యానికి మంచిదని ఎంఎల్‌హెచ్‌పీ అనూష అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గంట్రావుపల్లిలో 5వ ఆయుష్మాన్ భారత్ హెల్త్, వెల్నెస్ సెంటర్ దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్ఎల్‌హెచ్‌పీ అనూష, ఆశాకార్యకర్తలు ఉమబాయ్, శంకరమ్మ గ్రామ కార్యదర్శి శ్రీనివాసచారి, అరవింద్ చారి పాల్గొన్నారు.

ప్రభుత్వం హామీలను నెరవేర్చాలి



నవతెలంగాణ- కోడేరు

ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి. నరసింహ అన్నారు. కేవీపీఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బైక్‌ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హులైన లబ్దిదారులకు పార్టీలకు అతీతంగా ప్రభుత్వం దళితబంధు అందజేయాలని ఆయన అన్నారు. అదేవిధంగా ప్రభుత్వాలు ప్రైవేటీకరణ విధానాన్ని ఉపసంహరించుకోవాలన్నారు. ప్రభుత్వం ఎన్నికల హామీలో ఇచ్చిన మూడెకరాల భూమి దళితులకు వెంటనే అమలు చేసి నిరుపేద రైతులను ఆదుకోవాలన్నారు. అదేవిధంగా రాజ్యాంగ హక్కులను పరిరక్షించుకునే బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఎన్నికల హామీలో ఇచ్చిన విధంగా రూ. లక్ష రూపాయల రుణ మాఫీని వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు అంతటి కాశన్న, జిల్లా కమిటీ సభ్యులు భాస్కర్, రాజు, హనుమంతు, స్థానిక ఎస్ఎఫ్ఐ నాయకులు మిద్దె కార్తీక్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డేగ శివయ్య, కోడేరు మాజీ ఉపసర్పంచ్ కే లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంబేద్కర్ శోభాయాత్ర

నవతెలంగాణ - తిమ్మాజీపేట

మండల కేంద్రంలో శుక్రవారం రాత్రి ఘనంగా అంబేద్కర్ శోభ యాత్ర అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వేణుగోపాల్ గౌడ్ బహుజన నాయకులు టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జోగు ప్రదీప్ జెండా ఊపి శోభాయాత్రను ప్రారంభించారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి వందలాదిగా బహుజనులు తరలివచ్చి ప్రధాన రహదారిపై ఉన్న అంబేద్కర్ విగ్రహం నుంచి ప్రారంభించి గ్రామంలో పలు వీధుల గుండా శోభయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు కోలాటాల కార్యక్రమాలతో గ్రామస్తులను అలరించారు. అలాగే యువకులు పెద్ద ఎత్తున డాన్స్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు గోపికృష్ణ, దేవస్వామి, గుణవర్ధ్, కొత్త వెంకటేష్, జగన్‌రాజ్, దానం బాలరాజ్, చెవ్వ మధావులు, స్వామి, కాళ్ల రాజు, సురేందర్, ప్రశాంత్, రమాకాంత్, జోగుశేఖర్, బాలకృష్ణ, బెన్నీ జంగయ్య, గ్రామ మహిళలు, యువకులు, చిన్నారులు, పెద్దఎత్తున పాల్గొన్నారు.



పౌష్టిక ఆహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ -అచ్చంపేట

ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా సరఫరా చేస్తున్న పౌష్టిక ఆహారాన్ని చిన్నారులు, మహిళలు కిశోర బాలికలు, సద్వినియోగం చేసుకోవాలని అంగన్వాడీ సూపర్వైజర్ రాజేంద్ర తెలిపారు. మండలం పరిధిలోని చెన్నారం అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు పంపిణీచేస్తున్న పౌష్టికాహారాన్ని శుక్రవారం పరిశీలించారు. ప్రభుత్వం రక్తహీనత నివారణకోసం ప్రత్యేకంగా చిరుధాన్యాలతో పౌష్టికాహారం రూపకల్పన చేసి సరఫరా చేస్తుందన్నారు. అనంతరం అంబేద్కర్ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అంగన్వాడీలో ఫ్యాన్ సౌకర్యం లేకపోవడంతో చిన్నారుల ఇబ్బందిని దృష్టిలో పెట్టుకొని గ్రామానికి చెందిన సింగిల్ విండో డైరెక్టర్ పరమేశ్వర్ రూ. 2500 విరాళంగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు రాజేశ్వరి, సుగుణ, పంచాయతీ కార్యదర్శి, ఆశా కార్యకర్త, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.



ప్రపంచానికి దిక్సూచి అంబేద్కర్



కందనూలులో..



తెల్కపల్లిలో..

• జెడ్పీచైర్ పర్సన్ శాంతకుమారి

నవ తెలంగాణ -కందనూలు

ప్రపంచానికి దిక్సూచి భవిష్యత్ తరాలకు స్ఫూర్తి భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగమని శాంతకుమారి అన్నారు. శుక్రవారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని స్థానిక అంబేద్కర్ కూడలిలో జిల్లా సాంఘిక సంక్షేమశాఖ, మహనీయుల జయంతిని కమిటీ కన్వీనర్ జెట్టి ధర్మరాజు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వేడుకలకు జెడ్పీచైర్ పర్సన్ శాంతకుమారి, కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాజేష్‌బాబు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జెడ్పీచైర్ పర్సన్ శాంతకుమారి మాట్లాడుతూ.. దేశానికి అంబేద్కర్ చేసిన సేవలు ఎనలేనివనీ కొనియడారు. ప్రపంచంలోనే రాజ్యాంగాన్ని రచించి ప్రపంచ మన్ననలు పొందిన మేధావి అని తెలిపారు. నేటి విద్యార్థులు బాగా చదువుకుని అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం నేడు హైదరాబాద్‌లో 125 అడుగుల విగ్రహం ఏర్పాటు చేయడంపై కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ.. అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించడమే కాకుండా చాలా వరకు తన ఆలోచనలను రాజ్యాంగంలో ఆపాదించాడని అన్నారు. అంబే ద్కర్ రాజ్యాంగ నిర్మాతనే కాకుండా గొప్ప ఆర్థికవేత్త అని తెలిపారు. కులమత తారతమ్యం లేకుండా ప్రతిఒక్కరూ సమానమనే కాకుండా ప్రతిఒక్కరూ ఆర్థిక స్వావలంబన సాధించాలని కోరారు. అంబేద్కర్ ఆశయాలను ఆయన నేర్పిన విలువలను కాపాడాల్సిన బాధ్యత నేటి విద్యార్థులు, యువతపై ఉందన్నారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ కల్పన భాస్కర్‌గౌడ్ మాట్లాడుతూ.. అంబేద్కర్ జయంతిని ప్రతిఒక్కరూ జరుపుకోవాలని సూచించారు. అనంతరం హ్యూమన్ వెల్ఫేర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు శివశంకర్ ద్వారా జిల్లాలో ఉచిత సేవలకై ఇచ్చిన రెండు అంబులెన్స్‌లను ప్రారంభించారు. అదేవిధంగా అంబేద్కర్ ప్రతి ఒక్కరికీ స్ఫూర్తి ప్రదాత అని జిల్లా ప్రధాన న్యా యమూర్తి జస్టిస్ డి. రాజేష్ బాబు అన్నారు. శుక్రవారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని స్థానిక కోర్టు ప్రాంగణం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీగా వచ్చి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అదేవిధంగా అంబేద్కర్ చూపిన సన్మార్గంలో విద్యార్థులు నడవాలని డీఈవో గోవిందరాజులు అన్నారు. శుక్రవారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులతో కలిసి ఆయన అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. డీఈవో, ఉపాధ్యాయులు, వివిధ సంఘాల నాయకులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా అంబేద్కర్ ఆశయాలతో కులవర్గ పోరాటాలను నిర్వహిస్తామని జిల్లా కో-శాధికారి జి అశోక్ అన్నారు. శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఎండబెట్ల చౌరస్తాలో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదనవు కలెక్టర్ మోతిలాల్, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ అధికారి రాంలాల్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. సుధాకర్‌లాల్, ఎస్సీ కులసంఘాల నాయకులు, కమిటీ సభ్యులు గూట విజయ్‌కుమార్, కోళ్లశివ, ప్రిన్సిపాల్ జూని యర్ సీవిల్ జడ్జి కె. స్వరూప, సెకెండ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి మౌనిక, బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ పర్వత రెడ్డి, ఏసీ రాజశేఖర్‌రావు, నోడల్ అధికారి కురుమయ్య, ఓపెన్ స్కూల్ కో-ఆర్డినేటర్ నాగరాజ్, స్ట్రాంగ్ టీచర్ వెంక టేశ్వర్లు శెట్టి, ఎంఈవో భాస్కర్‌రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి, ఎస్‌జీఎఫ్ ప్రసాద్‌గౌడ్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు సూర్యశ్రీనివాస్‌గౌడ్, రామచం దర్రావు, మద్దిలేటి పాల్గొన్నారు.

తెలకపల్లి : డా బీఆర్ అంబేద్కర్ ప్రపంచంలోనే పేరొందిన గొప్ప న్యాయవాది, మానవతా వాది అని ఎక్సైజ్ సీఐ ఏడుకొండలు, ఎంపీపీ కొమ్ము మధు, తాసిల్దార్ తబి తారాణి, పాలెం డిగ్రీ ప్రిన్సిపల్ మల్లికార్జున్, ఎస్సై వి ప్రదీప్ కుమార్ అన్నారు. శుక్రవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని అంబే ద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంబేద్కర్ అందించిన రాజ్యాంగ ఆశయాలను పాటించి అణగారిన వర్గాల అభివృద్ధికి దేశఉన్నతికి పాటుపడాలని సూ చించారు. అదేవిధంగా మండలంలోని అన్నిగ్రామాల్లో జయంతి ఉత్సవాలు నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొమ్ము మధు, తాసిల్దార్ తబితారాణి, ఎక్సైజ్ సీఐ ఏడుకొండలు, మాజీ జెడ్పీటీసీ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదుల నరేందర్‌రెడ్డి, పాలెం డిగ్రీకళాశాల ప్రిన్సిపల్ మల్లికార్జున్, ఎస్సై ప్రదీప్ కుమార్, రైతు బంధు మండల అధ్యక్షుడు జి మాధవరెడ్డి, ఎంపీటీసీలు ఆర్. రమేష్, లక్ష్మమ్మ, విజయలక్ష్మి, సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్లపల్లి యాదయ్య, అంబే ద్కర్ సంఘం అధ్యక్షుడు ఎత్తపు రవి, ఈవో భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

బిజినేపల్లి: మండలంలోని పలు గ్రామాల్లో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా గుడ్లనర్వలో మాదాసి కుర్వసంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని నిర్వహించారు. ఇందులో భాగంగా అంబేద్కర్‌విగ్రహానికి పూలమాలవేసి జయంతి ఉత్సవాలు నిర్వహించారు. వసుపరి రాము మాట్లాడుతూ.. అంబేద్కర్ ఒక కులానికి ఒకవర్గానికి సంబంధించిన వ్యక్తి కాదని ఈ దేశంలో అణగారినవర్గాలకు అందరికీ సంబంధించిన మహోన్నతమైన వ్యక్తి అని కొనియాడారు.అదేవిధంగా మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద శుక్రవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా ముస్లిం మైనార్టీ సంఘం తరపున మైనార్టీ పెద్దలు, సోదరులు కలిసికట్టుగా వచ్చి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి జయంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం పాఠశాల విద్యార్థినులకు పుస్తకాలు, పెన్నులు అందజేశారు. కార్యక్రమంలో బీఎస్పీ మండల అధ్యక్షుడు పానుగంటి రామచం దర్, శివకృష్ణలీల, ప్రశాంత్, కుర్వ బీరయ్య, కత్తి పర్వతాలు, కత్తి శ్రీశైలం, మేకల లక్ష్మీకాంత్, కత్తి శివలింగం, జంగయ్య, పెద్దపెంటయ్య, పెంటయ్య, సంఘం అధ్యక్షుడు ఎండీ తాజుద్దీన్, ఉపాధ్యక్షుడు ఎండీ అమీర్ రెహ్మాద్, ప్రధాన కార్యదర్శి ఎండీ అజీం, ఉప కార్యదర్శి ఎండీ యూనుస్, కో-శాధికారి ఎండీ వహీద్, కార్యదర్శులు ఎండీ ఈబాదుల్లా, ఎండీ రహీముద్దీన్, సలహా దారులు ఎండీ ఖాదర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

పెంట్లవెల్లి: మండల పరిధిలోని జటప్రోల్‌లో శుక్రవారం మహాత్మాజ్యోతిబా పూలే, అంబేద్కర్ జయంతి సందర్భంగా కేవీపీఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాజ్యాంగ, రిజర్వేషన్లు, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణకోసం జిల్లా వ్యాప్తంగా బైక్ ర్యాలీలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా జటప్రోల్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పరుష రాములు, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు వర్దం పర్వతాలు జెండాఊపి బైకుర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ బైక్ ర్యాలీ జటప్రోలు నుంచి పెంట్లవెల్లి మీదుగా రామాపూర్, కొల్లాపూర్ చేరుకొని రాత్రికి పెద్దకొత్తపల్లిలో బసచేయనున్నట్లు ఆయన తెలిపారు. ఏప్రిల్ నెల మొత్తాన్ని మహనీయుల మాసంగా ప్రకటించి బైక్ ర్యాలీలకు వ్యతిరేక పోరాట సంఘం పిలుపునిచ్చిందని ఆయన అన్నారు. ఏప్రిల్ 14 నుంచి 18వరకు 20 మండలాలు తిరుగుతూ జిల్లా వ్యాప్తంగా ర్యాలీ నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. అదేవిధంగా మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు హనుమంతు, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు డి ఈశ్వర్, మాల మహానాడు నాయకులు హన్మంతు, మాలల చైతన్య సమితి తాలూకా అధ్యక్షుడు ఎర్రశ్రీను అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దామని అన్నారు. అనంతరం మండల కేంద్రంలో భారీ ఎత్తున పురవీధుల్లో తిరుగుతూ భారీ ర్యాలీ నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయల్లో, ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు అంతటి కాశన్న, జిల్లా ఉపాధ్యక్షుడు హను మంతు, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వర్, డీవైఎ ఫ్ఐ జిల్లా కార్యదర్శి బి శివవర్మ, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కురుమయ్య, సీఐటీ యూ జిల్లా నాయకులు దశరథం, కేవీపీఎస్ జిల్లా నాయకులు భాస్కర్, బత్తిని రాజు, బొల్లె జగన్, బాబు, కార్తీక్, గోపాల్, శ్రీను, మధు, శివ, మూలే వేణుగోపాల్, మూలే వెంకటేష్, ఏటూరి అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేట రూరల్: మహనీయులు మాజీ భారత ఉప ప్రధానమంత్రి బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కృషి వల్లే దళిత జాతి అభ్యున్నతి, సామాజిక న్యాయం సిద్ధించిందని అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు జిలకర బాలేశ్వరయ్య అన్నారు. శుక్రవారం పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయ ఆవరణలో భారత మాజీ ఉప ప్రధానమంత్రి బాబు జగ్జీవన్‌రాం, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహనీయుల స్ఫూర్తితో నేటి మేధావులు ప్రజలు, యువత పేదల అభ్యు న్నతికి కృషిచేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా అంబేద్కర్ గొప్ప మేధావి, సంఘసంస్కర్త, అట్టడుగు బలహీన వర్గాలకోసం తన జీవిత పర్యంతం పనిచేశాడని ఉపాధ్యాయులు పి. వెంక టేశ్వరశర్మ అన్నారు. శుక్రవారం పట్టణంలోని శ్రీ సరస్వతి శిశుమందిర్ విద్యాలయంలో అంబేద్కర్ జయం తిని ఉపాధ్యాయుడు మంతటి క్రాంతికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అదేవిధంగా శుక్రవారం మండలంలోని బ్రాహ్మణ పల్లిలో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మల్లేష్, బీవైఎఫ్ఐ నాయకులు హరీష్‌నాయక్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలు ప్రజాసంఘాల, రాజకీయ నాయకులు, ప్రబంధ కార్మిక సభ్యులు సుధాకరయ్య, పాండురంగం, నందకిషోర్, కట్ట ప్రభాకర్‌రెడ్డి, శ్రీధర్, బాలాజీ, శ్రీనివాసులు, వెంకటేష్, కుమారస్వామి, రవీందర్, ఇందిరమ్మ లావణ్య స్వప్న, గౌసియా, డిప్యూటీ సర్పంచ్ మల్లయ్య వార్డు మెంబర్ నరేష్, రాములు, సాయిబాబు, శేఖర్, దేవేందర్, లక్ష్మయ్య, లాల్యా యశ్వంత్, అజయ్, అంజి, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాజీపేట: మండల కేంద్రంతో పాటు మండలంలో ఉన్న అన్ని గ్రామాల్లో శుక్రవారం అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో అఖిలపక్ష నాయకులందరూ కలిసి ప్రధాన రహదారిపై ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి కేక్‌ను కట్‌చేసి పంపిణీ చేశా రు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. రాజ్యాంగంలో ఆయన కల్పించిన హక్కుల వల్లనే ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ బడుగు బలహీన వర్గాలకు సమాన హక్కులు అందాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి, ఎస్సీ, ఎస్టీ జిల్లా విజిలెన్స్ మానిటర్ కమిటీ సభ్యులు జోగు ప్రదీప్, రైతు సంఘం మండల అధ్యక్షుడు గొర్ల వెంకట స్వామి, విండో ఉపాధ్యక్షుడు రాందేవ్‌రెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు అబ్దుల్ రజాక్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు వేణుగోపాల్‌గౌడ్, ఎంపీటీసీ లీలావతి, మార్కెట్ డైరెక్టర్ హుసేని, కవిత, అంబేద్కర్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్, నాయ కులు జైపాల్‌రెడ్డి, స్వామి, వెంకటేష్, దానం బాలరాజ్, అయూబ్ ఖాన్, పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : భారత రాజ్యాంగంలో రాసిన ప్రతి ఒక్కటి నిజం కావాలంటే బహుజన రాజ్య స్థాపన జరిగిన నాడే డాక్టర్ అంబేద్కర్ కలలు నిజమవుతాయని ఎంపీపీ సూర్య ప్రతాప్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ జయంతి సందర్భంగా పలు సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, పలు పార్టీల నాయకులు డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాణసంచా కాల్చి కేక్‌కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుంటూ ఆనందంగా జయంతిని నిర్వహించారు. అదేవిధంగా మండల కేంద్రంలో శుక్రవారం అంబేద్కర్ జయంతిని సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బయ్యపురెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ నాగపురి విష్ణు, స్థానిక సర్పంచ్ ఆదేర్ల వెంకటేశ్వర్ రెడ్డి, సర్పంచ్ సత్యం, మాజీ ఎంపీటీసీ దండు నరసింహ, ఎంపీటీసీ రవికుమార్, ప్రతాప్‌రెడ్డి, రామచంద్రయ్య, ఆంజనేయులు, మహానాడు మాలమహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు తగిలి వెంకటస్వామి, మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి ము చ్చబోతు శంకర్, బుడగ జంగాల రాష్ట్ర నాయకులు కృష్ణయ్య, తెలంగాణ దం డోరా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్మూరి రాము, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కృష్ణ, తెలంగాణ దండోరా తాలూకా నాయకులు విజయకుమార్, గాదరి చంద్ర శేఖర్, నాగపురి చంద్రశేఖర్ మాజీ ఎంపీటీసీ అశోక్ రెడ్డి, కల్మూరి కృష్ణ, సీపీఐ నాయకులు లక్ష్మణస్వామి, తాలూకా మైనార్టీ అధ్యక్షుడు బాల పేరు, మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గులాం రసూల్, ముష్టిపల్లి సర్పంచ్ నాగమ్మ కురుమయ్య, ఎంపీటీసీ కాజా, మురళీధర్ రెడ్డి, సయ్యద్, సల్వాది వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- వంగూరు

మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామపంచాయతీలలో వివిధ కుల సంఘాలు, అధికారులు, కార్మికులు కర్షకుల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా విగ్రహాలకు పూలమాలవేసి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అక్కి లావణ్య, ఉపసర్పంచ్ నర్మదా, ఎంపీటీసీ రమేష్‌గౌడ్, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు మీసాలస్వామి, జిల్లా కో-ఆప్షన్ సభ్యులు హమీద్, గణేష్‌రావు, బండపల్లి శివరాములు, బాలస్వామి, ఎల్లా గౌడ్, జనార్దన్, బీసీ సంఘం మండల అధ్యక్షుడు జువ్వ కృష్ణయ్య, శ్రీను, సాయిలు, జంగయ్య, పరమేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- అచ్చంపేట

చదువు అనే జ్ఞానం ద్వారానే అంబేద్కర్ ఆశయం సాధ్యమవు తుందని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం పట్టణంలోని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జయంతిని ఘనంగా నిర్వహించారు. కుల సంఘాలు, ప్రజాసంఘాలు, మహిళా సంఘాలు ప్రతి పల్లెలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. బల్మూరు మండలం నర్సాయిపల్లిలో పనులు చేస్తున్న చోటనే ఉపాధికూలీలు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివా ళులర్పించారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ వంశీకృష్ణ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ మోపతయ్య మాట్లాడారు.. అంబేద్కర్ చేసిన కృషిని ప్రతి పల్లెకు విస్తరించే విధంగా యువత కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు శ్రీశైలం, సీనియర్ నాయకులు ఆనందు, జిలకర బాలేశ్వరయ్య, మున్సిపాలిటీ చైర్మన్ నరసింహగౌడ్, మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీనివాసులు, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు కాసిం మాదిగ, కాంగ్రెస్ నాయకులు మహబూబ్ అలీ, అంతటి మల్లేష్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నరసయ్య యాదవ్, బుడగ సంఘం పెద్దలు పెంటయ్య, హుస్సేన్ పాల్గొన్నారు.

నవతెలంగాణ- కోడేరు

రాజ్యాంగ స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని బీఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు దు రెడ్డి అన్నారు. మండలంలోని శుక్రవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటా నికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంబేద్కర్ స్ఫూర్తితో రాజ్యాంగ హక్కులని కాపాడుకునే హక్కు ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ బీఆర్ఎస్ నాయకులు, ఆయా సంఘాల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



కోడేరులో..



బిజినేపల్లిలో..



పెంట్లవెల్లిలో..



అచ్చంపేట రూరల్‌లో..



తిమ్మాజీపేటలో..



వంగూరులో..



అచ్చంపేటలో..



కందనూలులో..



అచ్చంపేట పాఠశాలలో..



పెంట్లవెల్లిలో బైక్ ర్యాలీ..



బిజినేపల్లిలో బైక్ ర్యాలీ



పెద్దకొత్తపల్లిలో..

గిరక పోటీలు ప్రారంభం



గట్టు : గట్టు మండలం బలిగేరా గ్రామంలో దిగంబర స్వామి జాతర సందర్భంగా గిరకబండ్ల పోటీలు ని ర్వహించారు. ఈ పోటీలకు ముఖ్య అతి థుగా సర్పంచుల సంఘం అధ్య క్షుడు హనుమంత నాయుడు హాజరై ఎడ్ల బండ్ల గిరకపోటీలను ప్రార ంభించారు. ఈ కార్యక్రమంలో కిష్టప్ప, వార్డు మెంబర్ బత్తలయ్య, బాసు గోపాల్, గిరప్పగాళ్ల అనుమంతు, పొగాకు ఈరన్న గ్రామ యువకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



అలంపూర్‌లో..

దేశ సమగ్రతకు పోరుయాత్ర



మరికల్ : మండల కేంద్రంలో సీపీఐ నారాయణపేట జిల్లా కార్యకార్యదర్శ కొండన్న భారతదేశ ప్రజా స్వామిక హక్కుల కోసం ప్రజాతంత్ర వ్యవస్థ నిర్మాణం కోసం కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం చేస్తున్న నియంత పరిపాలనకు చరమగీతం పాడాలంటూ డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ సమితి ఇచ్చిన పిలుపుమేరకు నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలో సీపీఐ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఇంద్ర గాంధీ చౌరస్తాలో నారాయణపేట సీపీఐ జిల్లా కార్యదర్శి కొండన్న ఆధ్వరంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి పోరుయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ హక్కులు, చట్టాలు కేంద్రంలోని నరేంద్ర మోడీ సర్కారు నిర్వీర్యం చేస్తున్నదని విమర్శించారు. కేంద్రప్రభుత్వం ఎనిమిది సంవత్సరాల కిందట ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి కూడా అమలు చేయలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కమిటీ సభ్యులు పీ. వెంకటేష్, మాసన్న, నర్సింలు, రఘు, బానుచందర్, శ్రీనివాసులు,బాలకృష్ణ,ఆంజనేయులు, గౌస్, ఖాతాలప్ప, తిమ్మన్న పాల్గొన్నారు.





విగ్రహ ఆవిష్కరణకు తరలిన నాయకులు

మరికల్ : మండల కేంద్రం నుంచి భారత రాజ్యాంగ నిర్మాత 132వ జయంతి వేడుకల్లో డాక్టర్ బాబా అంబేద్కర్ 125 అడుగుల విగ్రహ ఆవిష్కరణకు బడుగు, బలహీనవర్గాల నాయకులు బయలుదేరారు. స్థానిక తాహసీల్దార్ కార్యాలయం దగ్గర ఉన్న డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఎంపీటీసీ సీమ గోపాల్ మాట్లాడుతూ 1891 సంవత్సరంలో జన్మించిన అంబేద్కర్ లండన్ లో కొలం బియాలో పీహెచ్డీ ఆర్థిక శాస్త్రం చేసిన మహనీయుడు దళిత కులాల సాధికారత అభివృద్ధి కోసం పేదల పట్ల పెద్దపీట వేశారన్నారు. రాజ్యాంగాన్ని రచించిన గొప్ప వ్యక్తి అని, ఆయన్ని స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ అధికారులు,సర్పంచ్ కె గోవర్ధన్, ఎస్సీ సెల్ అధ్యక్షులు రామస్వామి, మరికల్ యువజన సంఘం నాయకులు, బడుగు బలహీన వర్గాల నాయకులు,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి అనంతరం అంబేద్కర్ విగ్రహా విష్కరణకు హైదరాబాదుకు బస్సులో బయలుదేరారు.భారత రాజ్యాంగ నిర్మాత బలహీన వర్గాల ఆశాజ్యోతి ఆత్మీయుల డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి మండలంలోని గ్రామపంచాయతీ ప్రైవేటు పాఠశాల, ప్రభుత్వ కార్యాలయంలో ఎంపీడీవో కార్యాలయంలో, తాసిల్దార్ కార్యాలయం తాసిల్దార్ రామకోటి , చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయబ్ తాహసీల్దార్ శ్రీనివాస్ , ఆర్ ఐ సుధాకర్ రెడ్డి , శ్రీశైలం, తాహసీల్దార్ కార్యాలయ సిబ్బంది అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఊట్కూర్ : హైదరాబాదులో జరిగే అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు అంబేద్కర్ సంఘంనాయకులు ప్రత్యేక ఆర్టీసీ బస్సులు బయలుదేరారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు అంబేద్కర్ సంఘం నాయకులు పాల్గొన్నారు

నర్వ : హైదరాబాదు నడిబొడ్డున తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో దేశంలోనే అది ఎత్తైన భారత రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి నర్వ మండలంలోని రాయకోడు గ్రామ అంబేద్కర్ యువజన సంఘం, జ్యోతిరావు పూలే విగ్రహ వ్యవస్థాపక కమిటీ సభ్యులు ప్రత్యేక వాహనంలో తరలివెళ్లారు. యావత్ ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన 125 అడుగుల మహానుభావుడు అంబేద్కర్ విగ్రహాన్ని తిలకించేందుకు తరలివెళ్లడం ఆనందంగా ఉందని వివిధ కమిటీల నాయకులు పాల్గొన్నారు.



ఊట్కూర్‌లో..



నారాయణపేటౌన్‌లో..

అందరివాడు 'అంబేద్కర్'

సంఘసంస్కర్త,న్యాయశాస్త్రవేత్తగా,భారత రాజ్యాంగ నిర్మాత, ప్రజాస్వామ్య పరిరక్షకుడు, మహామేధావి డాక్టర్ బీ.ఆర్అంబేద్కర్ జయంతిని గద్వాల, నారాయణపేట జిల్లాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.



నారాయణపేట టౌన్‌లో..

నారాయణపేట టౌన్ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ మార్గంలో నడుస్తూ ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కంకణ బద్ధులై పని చేయాలని పేట కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. శుక్రవారం డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకొని కలెక్టరేట్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ మహిళల అభ్యున్నతికి పాటుపడిన మహనీయుడు అంబేద్కర్ అని గుర్తు చేశారు. బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికే కాకుండా భారత దేశంలోని ప్రతి ఒక్క వర్గానికి సమన్యాయం చేసుకుంటూ రాజ్యాంగంలో పొందుపరిచారన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు కన్యాకుమారి, హరనాథ్ రెడ్డి, జాన్ సుధాకర్, మున్సిపల్ కమిషనర్ సునీత, జెడ్పీటీసీ అంజలి రాములు ముదిరాజ్, ఎంపీపీ అమ్మ కోళ్ల శ్రీనివాస్ రెడ్డి, ఆయా సంఘాల ప్రతినిధులు సభ్యులు పాల్గొన్నారు.

బైరంకొండలో విగ్రహావిష్కరణ

దారంపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆయన విగ్రహానికి పేట ఎమ్మెల్యే ఎస్. రాజేందర్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మండలంలోని బైరంకొండ గ్రామంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణలో పాల్గొని విగ్రహావిష్కరణ పాల్గొని మాట్లాడుతూ డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు.కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు వార్డు కౌన్సిలర్లు మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో..

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నారాయణపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ భీమ్‌రావు అంబేద్కర్ జయంతిని కృష్ణ గోకులం పాఠశాలలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా చైర్మన్ కే. సుదర్శన్ రెడ్డి, వైస్ చైర్మన్ సరాఫ్ నాగరాజు, కోశాధికారి డాక్టర్ మదన్ మోహన్ రెడ్డి, సభ్యులు కన్నా జగదీష్, జొన్నల సుభాష్, చెన్నారెడ్డి పాల్గొన్నారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో..

అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి సీఐటీయూ వివిధ సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జి. వెంకట్రామా రెడ్డి, బలరాం మాట్లాడుతూ.. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబాసాహెబ్ అంబేద్కర్ అని గుర్తు చేశారు.

దామరగిద్దలో..

దామరగిద్ద మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి టీడీపీ నాయకులు కందేన్ పల్లి ఉప సర్పంచ్ రాములు యాదవ్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తిమ్మారెడ్డి, కనకప్ప, వీరన్న గౌడ్, రంగయ్య, నాగప్ప, అంజిలప్ప, నర్సప్ప తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- ఊట్కూర్ :

ఉట్కూరులోని ఎంపీపీ చాంబర్‌లో అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అలాగే మండలంలోని చిన్న పొర్ల గ్రామంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీవో కాళప్ప, పీఏసీఎస్ చైర్మన్ బాల్ రెడ్డి, ఎన్ ఆర్ఈ జీ ఎస్ ఈ సీ శ్రీనివాస్ , చిన్నపొర్ల ఊట్కూర్ సర్పంచ్ సూర్యప్రకాశ్ రెడ్డి , మాల్‌పటేల్ రవీందర్ రెడ్డి , బీఆర్ఎస్, గ్రామ అధ్యక్షుడు ఎస్ ఎం షకీల్, గోపాలకృష్ణ , శేఖర్, వేణు, గ్రామస్తులు డాక్టర్ మక్బూల్ పాషా, సాబణ్ణ, ఈర్షత్ చిన్నవెంకటి తదితరులు పాల్గొన్నారు.

మరికల్ : మండలంలోనే తీలేర్, ఎలిగిండ్ల, కన్మనూర్, పసుపుల ,వివిధ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బెలగంజి వీరన్న మాట్లాడుతూ అభివృద్ధి కోసం పాటుపడిన వ్యక్తి సామాజిక ఉద్యమ నిర్మాత ఆయన అడుగుజాడల్లో నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు జె మల్లయ్య, జి గోవర్ధన్, మండల యూత్ అధ్యక్షులు అంజలి రెడ్డి ,మండల నాయకులు హరీష్ కుమార్, కప్పే మహేష్ , దండు లక్ష్మయ్యకె తిరుపతయ్య, పోలమోని రామకృష్ణ ,పీ రఘు ,జింగిడి ఆంజనేయులు ,రాఘవేందర్, శివ, మైబు ,కథలు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

బలహీనవర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

భారత రాజ్యాంగ నిర్మాత బలహీన వర్గాల ఆశాజ్యోతి ఆత్మీయుల డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని మండలంలోని గ్రామపంచాయతీ ప్రైవేటు పాఠశాల, ప్రభుత్వ కార్యాలయంలో ఎంపీడీవోకార్యాలయంలో, తాహసీల్దార్ కార్యాలయం తాహసీల్దార్ రామకోటి , చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తాహసీల్దార్ శ్రీనివాస్ , ఆర్ ఐ సుధాకర్ రెడ్డి , శ్రీశైలం, కార్యాలయ సిబ్బంది డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అలంపూర్ : చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం దగ్గర అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ అంబేద్కర్ ఏ ఒక్క కులానికో, ఏ ఒక్క మతానుకో చెందినవాడు కాదని అణగారిన వర్గాల కోసం రిజర్వేషన్లు కల్పించి అందరివాడుగా గుర్తింపు పొందాడని అన్నారు. పాలకులు, వివిధ పార్టీల నాయకులు జయంతులు, వర్ధంతిలు జరిపి చేతులు దులుపుకోవడం కాకుండా అంబేద్కర్ ఆశయాల కనుగుణంగా అణగారిన వర్గాల అభివృద్ధి కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. అంతకు ముందు అంబేద్కర్ నగర్ నుంచి ఊరేగింపు నిర్వహించారు. అలాగే మున్సిపాలిటీ వద్ద మున్సిపల్ చైర్ పర్సన్ మనోరమవెంకటేష్ అధ్యక్షతన అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆంజనేయులు, కౌన్సిలర్ పుష్పలత, డాక్టర్ రాజన్న, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ జితేందర్ గౌడ్, తుమ్మల రవికుమార్, సామాజిక సేవ సమితి నాయకులు వెంకటరామయ్య శెట్టి, జి.రాజు, దళితరత్న అవార్డు గ్రహీత రంగముని, నాగరాజు, ధర్మరాజు, ఆ సంఘం అధ్యక్షులు రజినిబాబు, కార్యదర్శి మునిస్వామి, మనోహర్ పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాలు కొనసాగించాలి : ఎమ్మెల్యే

ఉండవల్లి : డాక్టర్ బాబా అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని ఎమ్మెల్యే అబ్రహం అన్నారు. శుక్రవారం ఉండవెల్లి ,మనవపాడు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉండవెల్లి మండలకేంద్రంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకుల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా పూలమాలలు వేని నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- ఇటిక్యాల

మండలంలోని వివిధ గ్రామాల్లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ స్నేహ శ్రీధర్‌రెడ్డి షేక్‌పల్లిలోని గ్రామ పంచాయతీ భవనంలో అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కొండేరులో మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మందజగన్నాథం నివాసంలో అంబే ద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలంపూర్‌లో బీఆర్ఎస్ మాజీ ఇన్‌చార్జి మంద శ్రీనాథ్, వేములలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. టీఆర్ఎస్ సీనియర్ నాయకులు తిమ్మాపురం నారాయణ నాయుడు, ఉదండపురంలో రాష్ట్ర బీఎస్పీ అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇటిక్యాల పోలీస్‌స్టేషన్లో ఎస్సై గోకారి ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలర్పించారు. కోదండపురం పోలీస్‌స్టేషన్ ఎస్ఐ వెంకటస్వామి ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలంపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో సీఐ సూర్యనాయక్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తాసిల్దార్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయంలో ఎమ్మార్వో సుబ్రహ్మణ్యం, ఎంపీడీవో రాఘవులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎర్రవల్లి చౌరస్తాలోని సరస్వతి పాఠశాలలో కరస్పాండెంట్ గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వివిధ గ్రామాల్లో సర్పంచులు గ్రామ పంచాయతీ భవన్లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలో వేసి నివాళులర్పించారు. పదో పటాలయంలో కమాండెంట్ శ్రీ బి రామ్‌ప్రకాష్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమా లలు వేసి నిర్వహించారు. ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ రూపకల్పనలో ప్రముఖ పాత్ర పోషించిన సమరయోధుడు రాజ్యాంగ రూపశిల్పి, సమగ్ర భారతదేశ రూపకల్పనలో కీలక పాత్ర పోషించిన వ్యక్తి డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ , సమాజంలో ఎన్నో అవమానాలను, అసమానతలను చవిచూసిన అతను ఎంతోకాలం పోరాడి విజయం సాధించారని కొనియాడారు.

ఇటిక్యాల : మండలంలోని ఉదండాపూర్ గ్రామంలో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విగ్రహాలు పెట్టడం మాత్రమే కాదు.. ఆయన ఆశయాలను అమలు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు రాష్ట్రప్రధాన కార్యదర్శి కందికంటి విజయకుమార్ , గద్వాల జిల్లా అధ్యక్షులు ఎంసీ కేశవరావు ,జిల్లా ఇన్చార్జి ఎంజీ కృష్ణ ,గద్వాల అసెంబ్లీ ఇన్చార్జి సీసల వెంకట్‌రెడ్డి జిల్లా ఉపా ధ్యక్షులు మణి కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాంబాబు ,జిల్లా సలహాదారులు సురేష్ బాబు ,అలంపూర్ నియోజకవర్గ ఇన్చార్జి మందు గౌడ్ ,కనకం బాబు, ఇటిక్యాల మండల అధ్యక్షులు తిరుపాల్ ,అంబేద్కర్ సంఘ నాయకులు పాల్గొన్నారు.

గట్టు : మండలంలోని బల్గేర , మాచర్ల గ్రామాల్లో డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ భాష శామల సర్పంచుల సంఘం అధ్యక్షుడు హనుమంతునాయుడు ,మాచర్ల సర్పంచ్ సిద్ది రామప్ప హాజరై మాట్లాడుతూ డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ గొప్పమహనీయుడని అన్నారు. అంబేద్కర్ జయంతిని జరుపుకోవడం హర్షణీయమన్నారు. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు హైదరాబాదులో 125 అడుగుల అంబేద్కర్ భారీ విగ్రహాన్ని జయంతి సందర్భంగా శుక్రవారం ఆవిష్కరించడం గర్వకారణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రూపవతి కిష్టప్ప,పంచాయతీ సెక్రెటరీలు, సురేష్, ప్రదీప్, మాజీ సర్పంచ్ సామేలు, టీఆర్ఎస్ నాయకులు అలీ, సురేష్, నూరుభాష, కురువ బజారి, బాసు గోపాల్, జంగిటి రమేష్, రాజు, డేవిడ్, మధుగౌడు, మైబు, వినోద్ ,పేపర్ నరసిములు, ముక్కిరయ్య , ఎంజీ నరసింహులు, లోకేష్ , ఎమ్మార్పీఎస్ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

మల్దకల్: అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని జిల్లా ఎస్పీ కె. సృజన ఆదేశాల మేరకు సాయుధ డీఎస్పీ ఇమ్మానియేల్ ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాదులు వేసి యావత్ ప్రపంచానికి బాబా సాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తి ప్రదాతగా నిలిచారని అన్నారు. అంబేద్కర్ ఆశయాల సాధన దిశగా నేటి యువత దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ఆకాంక్షించారు. అదేవిధంగా భారత రాజ్యాంగ రూపకల్పనలో ప్రముఖ పాత్ర పోషించిన సమరయోధుడు రాజ్యాంగ రూపశిల్పి, సమగ్ర భారతదేశ రూపకల్పనలో కీలక పాత్ర పోషించిన వ్యక్తి అంబేద్కర్ అని మాజీ జిల్లా అధ్యక్షుడు గంజిపేట రాజు, జిల్లా కార్యదర్శి చంద్ పాషా అన్నారు. శుక్రవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు తిరుమలేష్, రాజు కుమార్, మన్యం, వెంకటేష్, ప్రవీణ్, మనోహర్, తిరుమలేష్, తరుణ్, సుశాంత్, సురేందర్, సీసీఎస్ ఇన్స్పెక్టర్స్ శివ కుమార్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, ఆర్ఐ నాగేష్, ఐటీ సేల్ ఇంచార్జి ఎస్సైరజిత, ఐటీ, ఎస్బీ, డీసీ ఆర్బీ, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నర్వ: అంబేద్కర్ అందరివాడని, కొందరివాడు కాదని అంబేద్కర్ యువజన సంఘం గ్రామ అధ్యక్షుడు మల్లన్నోటి శంకర్ అన్నారు. అంబేద్కర్ ఒక కులానికో.. ఒక వర్గానికో పరిమితమైన వ్యక్తి కాదన్నారు. విశ్వమేధావిగా పేరు గాంచిన అంబేద్కర్ గొప్ప దార్శనికుడని కొనియాడారు. మండలంలోని రాయికోడ్ అంబేద్కర్ కూడలి వద్ద అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మండల ఎస్సై విక్రమ్, సంఘం గ్రామ అధ్యక్షుడు శంకర్, కమిటీ సభ్యుడు కె.శ్రీనివాసులు, ఎం.గోపాల్, ఉపాధ్యాయులు మల్లేష్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎం.నారాయణ రెడ్డి,నారా వెంకటేష్, జి.అంజి, పి.రవికుమార్, ఇసాక్, రవికుమార్ గ్రామంలోని బస్టాండ్ ఆవరణలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు శంకర్ మాట్లాడుతూ.. అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషిచేయాలన్నారు. అనంతరం చిన్నారులు తమ సాంస్కృతిక కార్యక్రమాలతో అందరినీ అలరించారు. అద్భుతమైన ప్రదర్శనలు ఇచ్చిన చిన్నారులకు నిర్వాహకులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సి సుశీల శ్రీనివాసులు, ఉప సర్పచ్ తాయప్ప గౌడ్, గ్రామస్తులు రవికుమార్, ఈడిగి నర్సింహులు, యువకులు అరవింద్, శివశంకర్, రమేష్, అశోక్, అనిల్, కే రాము, కురుమూర్తి, మహేష్, చింటు, బాలికలు తదితరులు పాల్గొన్నారు.

అయిజ: పట్టణంలో పాత బస్టాండ్ సర్కిల్ మాల పేట కమ్యూనిటీ హాల్‌లో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వివిధ పార్టీల నాయకులు హాజరై మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం అంబేద్కర్ నిరంతరం కృషి చేసిన మహానుభావుడని పేర్కొన్నారు. అనంతరం అంబేద్కర్, చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం పాత బస్టాండ్ కూడలి నుండి ప్రధాన వీధుల వెంబడి అంబేద్కర్ సర్కిల్ కు పెద్ద ఎత్తున ర్యాలీతో వెళ్లి ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు.



తంతంతంతంత



నారాయణపేట టౌన్‌లో..



నారాయణపేట టౌన్‌లో..



మరికల్‌లో..



ఇటిక్యాలలో..



ఇటిక్యాలలో..



మల్దకల్‌లో..



అయిజలో..



నర్వలో..